క్లుప్తంగా

ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు శిక్షణ



మాగనూర్: నవంబర్ 3న నిర్వహించనున్న సిస్‌పరీక్ష అమలు గురించి ఎంపిక చేసిన ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్‌కు మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల నోడల్ అధికారులు నిజముద్దీన్, వెంకటయ్య, నర్సింహులు ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు.. ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్‌కు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సందేహాలు నివృత్తి చేశారు. డీఆర్పీలు నరేందర్, ఎంఐఎస్ నరేష్‌గౌడ్, సీఆర్పీలు అమీన్‌రెడ్డి, రమేష్, ఐఈఆర్పీ నాగేశ్వర్, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

గోవా మద్యం పట్టివేత

కృష్ణా: మండల సరిహద్దులోని చెక్‌పోస్టులో మంగళవారం సాయంత్రం ఎక్సైజ్, స్థానిక పోలీసులు సంయుక్తంగా వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో గోవా నుంచి తీసుకొచ్చిన 3.25 లీటర్ల మద్యం లభించిందని, దాని విలువ దాదాపు రూ. 6వేల వరకు ఉంటుందని ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. నిందితుడిపై కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది సయ్యద్ బాష, నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ సన్నాహక సమావేశం

ధన్వాడ: మండల కేంద్రంలోని బుధవారం ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 10 గంటలకు ఆయా మండలాల కాంగ్రెస్ కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు నరహరి ఒక ప్రకటనలో తెలిపారు. శివకుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్నికలలో నిర్వహించిన పలు కార్యక్రమాలపై కార్యకర్తలకు దిశనిర్దేశం చేస్తారని, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

కొల్లూరులో పౌరహక్కుల దినోత్సవం



ఊట్కూరు: మండలంలోని కొల్లూరులో పోలీస్ రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్‌కానిస్టేబుల్ రమేష్ మాట్లాడుతూ.. గ్రామంలో కులమతాలకు అతీతంగా సేవలను కొనసాగించాలన్నారు. ఎవరైన కులవివక్షతను పాటిస్తే వారిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. బాల్యవివాహాలకు ఎవరు ప్రోత్సహించొద్దని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ విజయలక్ష్మి, ఆర్ఐ శ్రావణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది చెన్నరాయుడు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు



నారాయణపేట రూరల్: కార్మిక, ఉద్యోగ హక్కుల సాధనకోసం కృషిచేస్తున్న ఏఐటీయూసీ సంఘం ఆవిర్భావ వేడుకలను జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ భవన్‌లో జిల్లా కార్యదర్శి కొండన్న ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజ్యాంగ హక్కులను కాపాడుకునేందుకు చట్టాల పరిరక్షణలలో సంఘం ఎంతో కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో రాణి, వెంకటేశ్వరమ్మ, సరోజమ్మ, నారాయణమ్మ, నర్సమ్మ, సుశీలమ్మ, పద్మమ్మ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఖోఖో చాంపియన్స్‌కు కాన్‌కుర్తి జట్టు ఎంపిక



దామరగిద్ద: మండలంలోని కాన్‌కుర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అండర్ 14 ఉమ్మడి జిల్లా ఖోఖో చాంపియన్స్‌కు ఎంపికయ్యారు. ఈ నెల 30న జిల్లా కేంద్రంలోని మినీస్టేడియంలో జరిగిన బాలుర జట్టు మొదటిస్థానంలో నిలిచి ఉమ్మడి జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక కావడంపై పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విశ్వనాథ్, ఎస్ విశ్వనాథ్, సునిత, పీఈటీ వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఐక్యతా దినోత్సవం



నారాయణపేటలో నివాళులర్పిస్తున్న టీచర్లు, విద్యార్థులు

నారాయణపేట రూరల్ : జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేశ ప్రథమ హోం శాఖా మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లబాయ్ పటేల్ చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం దేశ సమైక్యతకు ప్రతి ఒక్కరూ కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా దేశంలో సంస్థనాల విలీనానికి పటేల్ చేసిన కృషిని కొనియాడారు. అలాగే మండలంలోని లక్ష్మీపూర్, జాజాపూర్, అమ్మిరెడ్డిపల్లి, బసిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ స్కూల్‌లలోఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పోరాటమే ఊపిరిగా సాగిన ప్రస్థానం దేశ సమగ్రతకు శ్రమించిన ధీరత్వం ఎంతో ఉన్నతమైందన్నారు. జాతి సమైక్యతకు పునరంకితమై మాతృభూమికి తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు. అలాగే అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏక్తాదివస్ వేడుకలు నిర్వహించారు. పట్టణ పుర వీధుల గుండా 5కే రన్ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఆయా కార్యక్రమాల్లో నాగురావునామాజీ, కొత్తకాపు రతంగపాండురెడ్డి, శ్రీనివాసులు, సత్యాయాదవ్, రఘురా మయ్యగౌడ్, వెంకట్రాములు, రఘువీర్‌యాదవ్, నర్సింహులు, రాము, గోపాల్, కిష్టప్ప, కుర్మన్న, రమణ, నర్సింహులు, పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని నిడుగుర్తిపాఠశాలలో మంగళవారం సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దేశ సమైక్యతకు ప్రతి ఒక్కరూ కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ మేరకు.. హెచ్‌ఎం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. సర్దార్‌వల్లబాయ్ పటేల్ స్వాతంత్ర్యంకోసం పోరాటం చేశారని గుర్తుచేశారు. ఉపాధ్యాయులు పద్మ, సునిత, వెంకటప్ప, సుజాత పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలోని సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని యువసేన ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే శ్రీవాణి పాఠశాలలో జయంతిని నిర్వహించారు. సూర్యమోహన్, శ్రీకాంత్‌రెడ్డి, సతీష్, రఘు, రామకృష్ణ, మొగులప్ప, కృష్ణయ్య, రవికిరణ్, హరిప్రసాద్, లక్ష్మన్న, రవి పాల్గొన్నారు.

కృష్ణా: మండల పరిధిలోని ఖాన్‌దొడ్డి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఏక్తాదివాస్ కార్యక్రమం సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల చేత జాతీయ సమైక్యత ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం శేఖర్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థిలో దేశభక్తి, దేశ ఐక్యమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి మనమందరం అంకితమవడంతో పాటు ఈ సందేశాన్ని తోటివారితో కూడా పంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలోని శ్రీ చైతన్య విద్యామందిర్ పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ మేరకు.. ప్రిన్సిపాల్ కాశయ్య మాట్లాడుతూ.. లా చదివిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 36 నెలల కోర్సును 30 నెలలోనే పూర్తి చేసి మంచి పేరు సంపదించాడు అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



కృష్ణాలో విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉపాధ్యాయులు



నారాయణపేటలో ..



ఊట్కూర్‌లో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు



మరికల్‌లో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు



ధన్వాడలో..

కాంగ్రెస్‌లో చేరిక..



కోస్గిలో పార్టీలో చేరిన వారితో తిరుపతిరెడ్డి, తదితరులు

కోస్గి: మండల పరిధిలోని సర్జఖాన్‌పేటకి చెందిన కురిహీనశెట్టి (జాండ్ర సంఘం) కులస్తులు మూకుమ్మడిగా పలు పార్టీల నుంచి నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. గ్రామ సర్పంచ్ హరీష్‌గౌడ్ సమక్షంలో గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరగా తిరుపతిరెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలో చేర్చుకున్నారు. ఈ మేరకు మంగళవారం సర్జఖాన్‌పేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన పార్టీ నాయకులతో పాటు పలువురు పాల్గొన్నారు.

నర్వ: మండలంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు చెన్నయ్యసాగర్ తెలిపారు. గత రెండు రోజులుగా జక్కన్నపల్లి, బుడ్డగాని తండాలతోపాటు ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికి మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పసుల నీరజ్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శరణప్ప, వివేక్‌వర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, అయ్యపురెడ్డి, రవిసాగర్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న నాయకులు

చౌడేశ్వరీ మాత అఖండ జ్యోతి ఉత్సవాలు



కోస్గి: మాత అఖండ జ్యోతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేకంగా అలంకరించిన కర్ర బుట్టల్లో దీపాలను వెలిగించి భక్తిగీతాలు ఆలపిస్తూ నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. స్థానిక వివేకానంద చౌరస్తా, రామాలయం చౌరస్తా, శివాజీ చౌరస్తాల మీదుగా అఖండ జ్యోతుల ఊరేగింపును పట్టణ శివారులోని చౌడేశ్వరి మాత ఆలయం వరకు చేపట్టారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో తొగుట వీర క్షత్రీయ సమాజ ప్రతినిధులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

పేటలో జెండాను ఎగరవేస్తాం

మరికల్: పేటనియోజకవర్గంలో ఈ సారి కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని పార్టీ నాయకులు సూర్యమోహన్, వీరన్న, రామకృష్ణ, హరిష్ అన్నారు. మండలంలోని మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రతి మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి పర్ణికారెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పథకాలు కొనసాగించడమే కాకుండా ఆరు గ్యారంటీ పథకాలను అమలుచేసి మహిళల కళ్లలో ఆనందం చూస్తామన్నారు. పర్ణికారెడ్డిని గెలిపించుకునేందుకు కష్టపడి పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో కృష్ణయ్య, ఆంజనేయులు, మొగులప్ప, సత్యన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణం పూర్తి చేయండి



ఆత్మకూర్: పట్టణంలో రహదారుల నిర్మాణం పూర్తి చేయకుండా అర్థాంతంగా వదిలేయడంతో చెరుకును మిల్లుకు తరలించేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం కృష్ణవేణి చెరుకు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజన్న ఆ ధ్వర్యంలో రైతులు కమిషనర్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. గాంధీచౌక్ నుంచి చెరువు కట్ట వరకు రోడ్డు నిర్మాణం కోసం తవ్వి వదలేయడంతో రైతులతో పాటు ప్ర యాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈవిషయమై సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీనిచ్చారు.

తూతూ మంత్రంగా సామాజిక తనిఖీ



సామాజిక తనిఖీ ప్రజావేదికలో పాల్గొన్న డీఆర్డీఓ గోపాల్‌నాయక్

నర్వ: ఎన్నికల కోడ్ కారణంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక ముగింపు సభ తూతూ మంత్రంగా కానిచ్చారు. మంగళవారం మండలంలోని మహిళా సమాఖ్య భవనంలో ముగింపుసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీల్లో ప్రజాప్రతినిధులు లేకుండానే అధికారులు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శుల సమక్షంలోనే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎలాంటి జరిమానాలు, రికవరీలు లేకుండా కేవలం మందలింపులతోనే సరిపోయింది. గ్రామాల్లో ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన ప్రత్యేక తోటల పెంపకం ద్వారా కొంత మంది రైతులు తోటలను తొలగించారాని వారి లిస్టును పంచాయతీల నోటీస్ బోర్డులపై ఉంచాలని డీఆర్డీఓ పీడీ గోపాల్‌నాయక్ ఆదేశించారు. ప్రభుత్వం అందించే రాయితీలను అన్నివర్గాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. ఎవెన్యు ప్లాంటేషన్‌కు సంబంధించిన కూలీల పెండింగ్ వేతనాలను అందించాలని పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్‌లు అధికారులను కోరారు. సమావేశంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ సుదర్శన్, ఏపీఓ మొగులయ్య, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీపీ డిఫెన్స్ లాయర్లకు సన్మానం



నారాయణపేట రూరల్ : జిల్లా కోర్టుకు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లుగా పలువురు అడ్వకేట్లను గతవారం నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం బాలప్ప, లక్ష్మీపతి, దత్తత్రేయ, నాగేశ్వరి తదితరులను బార్‌కౌన్సిల్ మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువాతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. న్యాయంకోసం వచ్చే బాధితు విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎలాంటి పరిస్థితులలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో దామోదర్, నందు, రఘువీర్, చెన్నారెడ్డి, సీతారామారావు, విజయ్, అమిరోద్దిన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు



దామరగిద్దలో ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట: బీఆర్ఎస్ అన్ని రంగాల్లో అత్యధిక తలసరి ఆదాయంలో రాష్ట్రం దూసుకుపోతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ చిచ్చుపెడుతున్నదని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.. ఆర్థిక, పారిశ్రామిక రంగాల్లో గ్రామీణ పరిపాలన నిర్వహణలో ఎన్నో విజయాలు తెలంగాణ నమోదు చేసుకుందన్నారు. అలాగే స్థానిక మున్సిపల్ పరిధిలోని పదో వార్డులో కుర్వగేరి, చాకలిగేరి, రాఘవేంద్ర స్వామి గుడి ఏరియాల్లో మంగళవారం ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని మరో సారి కారుగుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఆయన సతిమణి స్వాతిరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. అలాగే ప్రపంచంలో రోజు రోజుకు పెరుగుతున్న టెక్నాలజీని ఫొటో, వీడియో గ్రాఫర్లు వినియోగించుకొని ఫొటో, వీడియో గ్రఫీలో అద్భుతాలు సృష్టించాలని స్థానిక ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా ఫొటో, వీడియో గ్రాఫర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఏ శుభకార్యమైనా ఫొటో, వీడియో గ్రాఫర్లు లేకుండా జరగవన్నారు. శుభకార్యాలకు చిరకాల జ్ఞాపకాలు చూసుకోవాలంటే ఫొటోలు, వీడియోలు తప్పనిసరిగా మారిందన్నారు. ఆయా కార్యక్రమాల్లో సుదర్శన్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, శ్రీపాద్, మున్సిపల్ చైర్‌పర్సన్‌గందె అనసూయ, వీడియో, ఫొటోగ్రాపర్లు తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: బీఆర్ఎస్ దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేశారని ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కంసాన్‌పల్లి, వత్తుగుండ్ల, క్యాతన్‌పల్లి, బాపన్‌పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆశన్న, ఎంపీపీ నర్సప్ప, విండో అధ్యక్షుడు ఈదప్ప, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు భీమయ్యగౌడ్, అశోక్, వెంకట్‌రెడ్డి, భీంరెడ్డి, తిప్పన్న,సర్పంచ్‌లు గురునాథ్‌గౌడ్, పకీరప్ప, లావణ్య, సత్యమ్మ, ఎంపీటీసీలు కిష్టప్ప, జయదేవ్ రెడ్డి, లక్ష్మి, వెంకట్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, కిషన్‌రావు, భీంరెడ్డి పాల్గొన్నారు.

మరికల్: బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన 9ఏళ్లలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందజేసిందని జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ సురేఖ అన్నారు. మంగళవారం మండలంలోని వారు ఇంటింటి ప్రచారం చేశారు. వైస్ ఎంపీపీ రవి, లక్ష్మయ్య, రాజేష్, కమల్, రవిగౌడ్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మాగనూర్: పేదలకు అండ గులాబీ జెండా .. దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేశారని బీఆర్ఎస్ యువ నాయకుడు చిట్టెం చాణిక్యరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వడ్వాట్, ఓబ్లాపూర్ గ్రామాల్లో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, ఎల్లారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పల్లెమారెప్ప, వాకిటి శ్రీనివాసులు, వెంకటయ్య, తిరుపతి, బసంత్‌రెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..



కోస్గి: మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డుతోపాటు పలు కాలనీలకు చెందిన యువకులు, మహిళలు పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువాలు వేసి పార్టీలో చేర్చుకున్నారు. పలు కాలనీలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాలిటీకి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వర్కటం జగన్నాథ్‌రెడ్డికి సన్మానం



మక్తల్: నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వర్కటం జగన్నాథ్‌రెడ్డికి టికెట్ కేటాయించడంతో మంగళవారం ఆయన నివాసంలో యువకులు, కార్యకర్తలు శాలువాతో సన్మానించారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి యువకులు, కార్యకర్తలు వర్కటం జగన్నాథ్‌రెడ్డి సమక్షంలో బీఎస్పీలో చేరారు. కార్యక్రమంలో అంజనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజయం సాధించి తీరుతాం



కొత్లాబాద్‌లో ప్రచారం చేస్తున్న పర్ణికారెడ్డి, శివకుమార్‌రెడ్డి

మరికల్: ఎమ్మెల్యే అభ్యర్థి పర్ణికారెడ్డి గెలుపు ఖాయమని నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం శివకుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొత్లాబాద్, మల్లాపూర్, చిన్నలింగల్‌చేడ్, బూర్గుపల్లి, నల్లవల్లి, అనంతపూర్, ఖాజీపూర్, తిర్మలంపల్లి, చంద్రాస్‌పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు బోనాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయం సాధించి తీరుతామన్నారు. ఈ సందర్భంగా పలువురు పార్టీలో చేరారు. నాయకులు రాజునాయక్, విద్యాసాగర్, రవీందర్, నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

నేటి నుంచి పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు

ఆత్మకూర్: మండలంలోని మూలమల్లలో పాండురంగస్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం అవుతున్నాయని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్‌జ్యోషి తెలిపారు. బుధవారం పాండురంగస్వామి, రుక్మిణీమాత కల్యాణం, స్వామివారి ఆభరణాల ఊరేగింపు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే గురువారం పాండురంగస్వామివారి రథోత్సవం, మహామంగళహారతి, ప్రసాద వితరణ ఇతర పూజ కార్యక్రమాలు ఉంటాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

సైబర్ నేరాలపై అవగాహన



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మాగనూర్: ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా అవుతున్నాయని, వాటిపై అప్రమత్తత అవసరమని ఎస్ఐ మల్లేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్టేషన్ ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. మీకు బంపర్ డ్రా తగిలిందని ఫోన్‌కు ఎస్ఎంఎస్ వచ్చి వాటిపై క్లిక్‌చేయమని చెప్పగానే వెంటే అకౌంట్‌లో నుంచి మొత్తం డబ్బులు పోవడం, ఏటీఎం కార్డుల ద్వారా డబ్బులు డ్రా చేస్తామని చెప్పి కార్డులు మార్చి డబ్బులు కొట్టేయడం, యాప్‌ల ద్వారా కోల్పోవడం వంటివి మనం తరచు చూస్తున్నామని, అటువంటి వాటిపై జాగ్రత్త అవసరమని తెలియజేశారు. ఎవరైన అలాంటి వారి భారిన పడితే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1093కి కాల్‌చేసి సమాచారమందించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ మన్నన్, కానిస్టేబుల్ మహేష్, రైటర్ నీలయ్య, హోంగార్డు ఖాజా తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను పనిలో పెట్టుకోవద్దు



మాట్లాడుతున్న జెండర్ స్పెషలిస్టు అనిత

మక్తల్: మహిళలు ఆర్థికంగా ఎదగాలని మక్తల్, మాగనూర్, కర్ని సెక్టార్ పరిధిలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్టు అనిత, సీహెచ్‌సీసీ మండవ రేణుక అన్నారు. మంగళవారం మక్తల్‌లోని ఐసీడీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. మహిళలు ఆత్మహత్య చేసుకోరాదని, పిల్లలను పనిలో పెట్టుకోరాదని, అమ్మాయిలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయరాదని, వృద్ధులను ఆదుకోవాలని కోరారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామాల్లో అంగన్‌వాడీ టీచర్లు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏసీడీపీ గిరిజ, సూపర్‌వైజర్లు రాజేశ్వరి, మల్లేశ్వరి, అమ్మక్క, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.